తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, జూన్ 21, 2025 | సంపుటి-1 సంచిక-191 పేజీలు- 11

The Largest Readers Local Digital Daily



# సూరీడు రాకముందే... సురాపానం!

## ఉదయాన్నే క్యూ కడుతున్న మద్యం ప్రియులు




- సంగారెడ్డిలో వైన్స్ దుకాణాల దందా
- మద్యం కొలతల విషయంలో తరచూ గొడవలు
- పట్టణంలో అన్ని షాపుల వద్ద కొనసాగుతున్న అమ్మకాలు
- నిద్ర మత్తులో సంగారెడ్డి ఎక్సైజ్ శాఖ
- గాలికి వదిలేసిన నిబంధనలు
- చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

3

మద్యానికి బానిస అయితే బతుకంతా నరకమే అవుతుంది... సూరీడు ఉదయించక ముందే మద్యం దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నారు.. ఇందుకు తగ్గట్టుగానే నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు ఉదయం నుండే క్లీనింగ్ పేరిట దుకాణాలను తెరిచి వ్యాపారం కొనసాగిస్తున్నారు.. ఉన్నత స్థాయిలో ఉన్నవారు, వివాహమై కుటుంబాన్ని పోషించుకుంటూ సమాజంలో నలుగురికి మంచి చెబుతూ మంచి పనులు చేసేవారు సైతం మద్యం మత్తులో పడి బానిసలై ఒకవైపు కుటుంబంలో మరొకవైపు సమాజంలో చులకన అవుతారు.. ఒకప్పుడు వీళ్ళు చెప్పిన మాటలు నలుగురు వింటే , ఇప్పుడు నలుగురు చెప్పిన మాటలు వీళ్ళు వినాల్సిన అవసరం ఏర్పడింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మద్యం ప్రియుల సంఖ్య నానాటికి పెరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న మద్యం అమ్మకాలే ఇందుకు నిదర్శనం. అయితే మద్యానికి బానిసవుతున్న సామాన్యుల సంఖ్య అధికంగా ఉండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న విషయంగా చెప్పవచ్చు. నిజానికి మద్యం అనేది కొందరికి పొద్దంతా కాయా కష్టం చేసి సాయంత్రం పూట తమ శారీరక బడలికల నుండి విముక్తి పొందేందుకు మద్యాన్ని తాగుతుండగా, మరికొంత మంది పూర్తిస్థాయిగా మద్యానికి బానిసై జీవితాన్ని సాగిస్తుండడం ఆందోళన కలిగిస్తున్న అంశంగా చెప్పవచ్చు.

(సంగారెడ్డి ప్రతినిధి-సిరి న్యూస్)





2

# అనర్హులకే దక్కిన ఇందిరమ్మ ఇళ్లు

- దుబ్బాక గడ్డ.. బీఆర్ఎస్ అడ్డ
- మంత్రి సాక్షిగా హెచ్చరించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో రసాభాస
- ఇన్‌చార్జి మంత్రి వివేక్ ముందే బీఆర్ఎస్ నేతల ఆందోళన
- ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో చిన్నగా ఉండటంపై రగడ



పటాన్చెరులో...

# అగ్గి రాజేసిన రైతు భరోసా





## పటాన్చెరులో రైతు భరోసాకు మొండి చేయి

- రైతు భరోసా అకౌంట్లో రాకపోవడంతో రైతుల్లో ఆగ్రహం
- నాలుగు మండలాల్లో రైతు భరోసా నిలిపివేత
- నష్టపోతున్న 27 వేల 120 మంది రైతులు
- రూ. 12.99 కోట్ల చెల్లింపులు అగమ్యగోచరం
- డివిజన్ రైతుల తీవ్ర ఆగ్రహం
- అధికార పార్టీ నాయకులకు కొత్త తలనొప్పి
- ప్రతిపక్ష పార్టీలకు బ్రహ్మాస్త్రంగా మారిన రైతు భరోసా
- వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- స్వయంగా మంత్రి తుమ్మలను కలిసిన కాట
- నేడు జిన్నారం రైతుల ధర్నాకు హాజరవుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

4

పటాన్చెరు నియోజకవర్గంలో రైతు భరోసా పథకం అగ్గి రాజేసింది. రైతుల్లో ప్రజల్లో పెరిగిపోతున్న అసంతృప్తిని చల్లార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వేస్తున్నది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతు భరోసా నిధులు వేస్తూ ఉండడం, పటాన్చెరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రైతు భరోసా నిధులు అకౌంట్లలో పడకపోవడం రైతుల్లో ఆగ్రహన్ని కల్గిస్తున్నది. పక్క జిల్లాల్లో నియోజకవర్గాల్లో పక్క మండలాల్లో తమకు తెలిసినా రైతులకు రైతు భరోసా నిధులు అకౌంట్లో జమ కాగా తమ అకౌంట్లో రైతు భరోసా నిధులు రాకపోవడం ఏంటనే చర్చ తీవ్రస్థాయిలో రైతుల్లో ప్రారంభమైంది. పటాన్చెరువు డివిజన్ పరిధిలోని జిన్నారం పటాన్చెరు రామచంద్రాపురం అమీన్పూర్ మండలాల్లోని రైతులకు రైతు భరోసా పథకం ద్వారా అకౌంట్లలో డబ్బులు రాలేదు. హైదరాబాద్ మహానగరానికి ఆనుకొని ఉన్న మండలాలలో జిహెచ్ఎంసి,పట్టణీకరణ ప్రభావం కారణంగా రైతులు వ్యవసాయము తక్కువగా చేస్తున్నారు అనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా నిధులు విడుదల చేయలేదు.

-పటాన్ చెరు, సిరి న్యూస్

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- విడతల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- ఇందిరమ్మ ఇంటికి ఇసుకను ఉచితంగా ఇస్తాం
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రెండవ విడత లో రెండు వేల ఎనిమిది వందల నలభై మంది లబ్ధిదారులకు నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణతో కలిసి ప్రొసీడింగ్స్ కాపీ లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీద ప్రజలకు ఉపయోగపడే పథకాలు తెస్తామని మానిఫెస్టోలో చేసిన వాగ్దానం ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,ఆ రోజుల్లో ఇందిరమ్మ గరీబీ హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలన పథకాలను తీసుకు వచ్చిందని గుర్తుచేశారు.ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో ఇల్లు కట్టుకోవాలనే ప్రజల ఆలోచనల ప్రకారం లబ్ధిదారులకే రూ.ఐదు లక్షలు ఇల్లు కట్టుకోవడానికి అందిస్తున్నామని,దళితులకు అదనంగా మరో రూ.లక్షా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరు వందల చదరపు ఫీట్లలోపు ఇండ్లు నిర్మించుకోవాలని పన్నెండు వేల ఇండ్లు జిల్లాకు మంజూరు చేసామని,సిద్ది పేట నియోజకవర్గంకు మూడు వేల ఇండ్లు మంజూరు చేసామని,ప్రతీ సంవత్సర మూడు వేల ఐదు వందల ఇండ్లు చొప్పున అందరికి ఇస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాపాలన అంటేనే ప్రజలకు మంచి పాలన అందించడం కాబట్టి ప్రభుత్వం ప్రజలకు మంచిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ హైమవతి మాట్లాడుతూ... రేపటినుండి ముగ్గు పోయించుకొని ఆరు నెలల్లో పూర్తి చేసుకోని గృహప్రవేశం చేసుకోవాలని ఇండ్ల నిర్మాణానికి అయ్యే బిల్లులు సమయానికి వచ్చేలా అధికారులతో సమీక్ష చేస్తూ కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, సిద్దిపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, సిద్దిపేట ఆర్డీఓ సాధానందం, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ అన్న వెంటే మేము

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరి న్యూస్) :** యువత రాజకీయాల్లో ఎదగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపినట్లు నారాయణ పేట బీఆర్ఎస్ వార్డు మెంబర్ ప్రకాష్ తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా హరీష్ అన్న శుభాకాంక్షలు తెలపడం ఎంతో సంతోషంగా ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,ప్రలోభాలకు లొంగకుండా హరీష్ అన్న వెంటే ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా హరీష్ రావును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు

# అనర్హులకే దక్కిన ఇందిరమ్మ ఇళ్లు

- దుబ్బాక గడ్డ.. బీఆర్ఎస్ అడ్డ
- మంత్రి సాక్షిగా హెచ్చరించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో రసాభాస
- ఇన్‌చార్జి మంత్రి వివేక్ ముందే బీఆర్ఎస్ నేతల ఆందోళన
- ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో చిన్నగా ఉండటంపై రగడ



**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరి న్యూస్) :** అనర్హులకే ఇందిరమ్మ ఇల్లు దక్కాయని, ఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తలు ఇన్‌చార్జి మంత్రి వివేక్ సమక్షంలోనే ఎదురుదాడి చేశారు. ఎన్నికల హామీలు తుంగలో తొక్కరంటూ నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రిని, కాంగ్రెస్ నేతలను వారు ఎదిరించారు. మీరు ఎంత లొల్లి పెట్టిన, మసి పూసి మారేడు కాయ చేద్దామని చూసిన, ప్రజలు సహించరని, దుబ్బాక అంటేనే బిఆర్ఎస్ అడ్డా అని కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. కెసిఆర్ హయాంలో దుబ్బాక నియోజకవర్గం కు మూడు వేల ఐదు వందల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి అందించడం జరిగిందన్నారు. కాలువలతో పాటు నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధి కి సహకారం అందించాలని కోరారు. స్టేజి మీద ప్రోటోకాల్ ఉన్నవారే కూర్చోవాలని ఎమ్మెల్యే అధికారులకు విజ్ఞప్తి చేసినా కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్టేజి మీద కూర్చోవడం పట్ల బి ఆర్ ఎస్ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మంత్రితో కలిసి లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఇంచార్జి మంత్రిగా గడ్డం వివేక్,కలెక్టర్ గా హైమావతి లు పాల్గొన్న తొలి కార్యక్రమం రసాబాసా గా మారడం తో వారు కొంత ఆందోళన కు లోనయ్యారు. ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే ఫోటో ను అగౌరవ పరిచి దుబ్బాక నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవం ను అవమాన పర్చారని బి ఆర్ ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. ఫ్లెక్సీ ని తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాధాలు చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ శ్రేణులను పోలీసులు బయటకు నెట్టివేయడంతో వారు తీవ్రంగా ప్రతిఘటించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్, కలెక్టర్ హైమావతి విజ్ఞప్తి మేరకు బి ఆర్ ఎస్ శ్రేణులు శాంతించారు.







## పదోన్నతులు బాధ్యతలు పెంచుతాయి

- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరిన్యూస్) :** పదోన్నతులు బాధ్యతలు పెంచి, కర్తవ్యాన్ని గుర్తుచేస్తాయని పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. కోహెడ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన వకనకయ్యను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు. ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి, ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.




# సూరీడు రాకముందే...
# సురాపానం!

## ఉదయాన్నే క్యూ కడుతున్న మద్యం ప్రియులు

- సంగారెడ్డిలో వైన్స్ దుకాణాల దందా
- మద్యం కొలతల విషయంలో తరచూ గొడవలు
- పట్టణంలో అన్ని షాపుల వద్ద కొనసాగుతున్న అమ్మకాలు
- నిద్ర మత్తులో సంగారెడ్డి ఎక్సైజ్ శాఖ
- గాలికి వదిలేసిన నిబంధనలు
- చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్




*(సంగారెడ్డి ప్రతినిధి – సిరి న్యూస్)*

సంగారెడ్డి పట్టణంలో ప్రముఖ వైన్ షాపులలో క్లీనింగ్ పేరిట వైన్స్ షాపులు కొన్ని తెల్లవారు జామునే తెరుచుకుంటున్నాయి. భవన నిర్మాణ కార్మికులు, మార్కెట్‌కు వచ్చే కొందరు వ్యక్తులను ఆసరాగా చేసుకుని బార్ షాపు యజమానులు కొందరు ఉదయం 6 గంటల నుంచే దొడ్డిదారిన వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే తాగేవారు వస్తున్నారు కాబట్టి అమ్ముతున్నామంటూ వ్యాపారులు దురుసుగా సమాధానం చెబుతున్నారు. ఈ విషయమై అధికారులు సైతం నిర్లక్ష్యంగానే జవాబివ్వడం విస్మయం కలిగిస్తోంది.

### సంగారెడ్డిలో ఎక్కడెక్కడంటే..

ప్రధానంగా సంగారెడ్డి చౌరస్తా వద్ద గల వైన్ షాపులలో, అదేవిధంగా ఐటిఐ పక్కనున్న వైన్ షాపులో బైపాస్ రోడ్డు లో ఉన్న వైన్ షాపులలో, మహబూబ్ సాగర్ చెరువు కట్ట వద్ద ఉన్న వైన్స్ షాపులు ఉదయాన్నే తెరుచుకుంటున్నాయి. పలు షాపులకు ప్రధాన ద్వారం తో పాటు మరో ద్వారం ఉండడంతో వీరి వ్యాపారం గుట్టుగా సాగుతోంది. అంతేకాదు కొన్ని షాపుల్లో పై భాగంలో కోసి వేసిన కొలత పావులు పడుతున్నట్లు తెలుస్తోంది. 90 ఎం ఎల్ కు సుమారు 10 ఎం.ఎల్ వరకు తక్కువ మద్యం అందిస్తూ మద్యం ప్రియులను వ్యాపారులు దోచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎవరైనా మద్యం ప్రియులు కొలతల విషయంలో వ్యాపారులను నిలదీస్తే ఇష్టం ఉంటే తాగు .. లేకపోతే లేదు .. 'అంటూ వ్యాపారులు దురుసుగా మాట్లాడుచున్నట్లు కొందరు మద్యం ప్రియులు పేర్కొంటున్నారు. అంతేకాదు,ఉదయం వేళల్లో అమ్మే కొన్ని రకాల మద్యం తేడా కల్తీగా ఉంటోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఉదయం 5 నుండి, రాత్రి 10 తర్వాత కూడా మద్యం అమ్మకాలు..

మద్యం అమ్మకాల విషయంలో నేనే మంత్రి, నేనే రాజులా వ్యవహరిస్తున్నారు వైన్స్ యజమానులు. నాకేమి ఆబ్కారీ, పోలీసు అధికారులకు మామూళ్లు చెల్లిస్తున్నాము కదా... మా టార్గెట్లు మాకుంటాయని వైన్స్ యజమానులు తెలుపుతున్నట్టు పలువురు తెలిపారు.

### రాత్రి 10 దాటితే అధిక ధరలు..

క్వార్టర్ మందు ఎంఆర్పీ రేట్ కంటే రూ. 40 నుంచి రూ.50 ఎక్కువగా అమ్ముతున్నారు. మద్యం అమ్మకాలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మకాలు జరగాలని ప్రభుత్వం నిబంధనలు అమలు చేసిన విషయం తెలిసిందే. కాని సంగారెడ్డి పట్టణంలోని వైన్స్ లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 5 గంటల నుంచే అక్రమంగా అధిక ధరలకు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ తతంగం అంతా ఎక్సైజ్, పోలీసు అధికారులు చూస్తున్నా పట్టించుకోకపోవడానికి మామూళ్లు కారణమని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### కొరవడిన ఎక్సైజ్ అధికారుల నిఘా

జిల్లా ప్రధాన కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో మద్యం వ్యాపారం పై ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా కొరవడి నట్లు పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి.పలు వైన్ తింట షాపులు ఉదయాన్నే తెరుచుకోవడం వెనుక ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తి సహకారం ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే మద్యం వ్యాపారులు సమయపాలన పాటించక పోవడం తో పాటు వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు అర్థమవుతోంది.

### ఇది మాకు మామూలేనంటున్న అధికారులు

మద్యం షాపుల నిర్వాకంపై ఎక్సైజ్ శాఖ అధికారులను ప్రశ్నించబోతే విచిత్ర సమాధానం ఎదురైంది. షాపులు తెల్లవారు జామునే తెరుస్తున్నారని అడిగితే ఈ విషయం తెలియంది ఎవరికి ? అంటూ ఓ వైన్ షాప్ యజమాని జవాబివ్వడం విస్మయం కలిగిస్తోంది. అంతేకాదు, ఒక్కో వైన్స్ షాప్ యజమాని ప్రభుత్వానికి ఏడాదికి లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది.. మరీ వాళ్లు సంపాదించుకోవద్దా.. అంటూ వ్యాపారులకు వంతపాడడం.. అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. దీని వెనుక అధికారులకు నెలనెలా ముడుపులు ముడుతున్నట్లుగా అర్థమవుతోంది. వాస్తవంగా అంత పెట్టుబడి పెట్టినప్పుడు వ్యాపారం చేసుకోవాల్సిందే. అయితే, నిబంధనలను కాదని వ్యాపారం నిర్వహించడం, అందునా ఆరోగ్యానికి హానికరమంటూనే యథేచ్ఛగా బిజినెస్ చేయడం ఎంతవరకు సబబో అధికారులే సెలవివ్వాలి.



మద్యానికి బానిస అయితే బతుకంతా నరకమే అవుతుంది... సూరీడు ఉదయించక ముందే మద్యం దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నారు.. ఇందుకు తగ్గట్టుగానే నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు ఉదయం నుండే క్లీనింగ్ పేరిట దుకాణాలను తెరిచి వ్యాపారం కొనసాగిస్తున్నారు.. ఉన్నత స్థాయిలో ఉన్నవారు, వివాహమై కుటుంబాన్ని పోషించుకుంటూ సమాజంలో నలుగురికి మంచి చెబుతూ మంచి పనులు చేసేవారు సైతం మద్యం మత్తులో పడి బానిసలై ఒకవైపు కుటుంబంలో మరొక వైపు సమాజంలో చులకన అవుతారు.. ఒకప్పుడు వీళ్ళు చెప్పిన మాటలు నలుగురు వింటే , ఇప్పుడు నలుగురు చెప్పిన మాటలు వీళ్ళు వినాల్సిన అవసరం ఏర్పడింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మద్యం ప్రియుల సంఖ్య నానాటికి పెరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న మద్యం అమ్మకాలే ఇందుకు నిదర్శనం. అయితే మద్యానికి బానిసవుతున్న సామాన్యుల సంఖ్య అధికంగా ఉండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న విషయంగా చెప్పవచ్చు. నిజానికి మద్యం అనేది కొందరికి పొద్దంతా కాయా కష్టం చేసి సాయంత్రం పూట తమ శారీరక బడలికల నుండి విముక్తి పొందేందుకు మద్యాన్ని తాగుతుండగా, మరికొంత మంది పూర్తిస్థాయిగా మద్యానికి బానిసై జీవితాన్ని సాగిస్తుండడం ఆందోళన కలిగిస్తున్న అంశంగా చెప్పవచ్చు.





పటాన్చెరులో..

# అగ్గి రాజేసిన రైతు భరోసా

## 27,120 మంది రైతులకు నష్టం

పటాన్చెరువు డివిజన్లోని 4 మండలాలకు చెందిన 27 వేల 120 మంది రైతులకు నేరుగా నష్టం వాటిల్లింది. 12.99 కోట్ల రూపాయలు ఈ నాలుగు మండలాల రైతుల అకౌంట్లో రావాల్సి ఉండగా వాటిని రాష్ట్ర ప్రభుత్వము నిలిపివేసింది. తొలకరి వానలు రాగానే రైతులు ట్రాక్టర్లతో నగలతో తమ పొలాలను దున్ని వ్యవసాయం చేసేందుకు సన్నదమయ్యారు రైతు భరోసా పథకం ద్వారా తమకు అకౌంట్లో డబ్బులు వస్తాయని ఆశించారు ఆ ఆశలు వమ్ము కావడంతో రైతులు తీవ్రస్తాయి ఆందోళనలో ఉన్నారు. రైతులు తమ కోపాన్ని సోషల్ మీడియాలో పెడుతుండ డంతో స్థానిక రాజకీయాలపై ఈ సమస్య తీవ్ర స్థాయిలో ప్రభావం చూపుతున్నది. నాయకుల వెన్నులో చలి ప్రారంభమైంది.

- రైతు భరోసా అకౌంట్లో రాకపోవడంతో రైతుల్లో ఆగ్రహం
- నాలుగు మండలాల్లో రైతు భరోసా నిలిపివేత
- నష్టపోతున్న 27 వేల 120 మంది రైతులు
- రూ. 12.99 కోట్ల చెల్లింపులు అగమ్యగోచరం
- డివిజన్ రైతుల తీవ్ర ఆగ్రహం
- అధికార పార్టీ నాయకులకు కొత్త తలనొప్పి
- ప్రతిపక్ష పార్టీలకు బ్రహ్మాస్త్రం గా మారిన రైతు భరోసా
- వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- స్వయంగా మంత్రి తుమ్మలను కలిసిన కాట
- నేడు జిన్నారం రైతుల ధర్నాకు హాజరవుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

## పటాన్చెరులో రైతు భరోసాకు మొండి చేయి

పటాన్చెరు నియోజకవర్గంలో రైతు భరోసా పథకం అగ్గి రాజేసింది. రైతుల్లో ప్రజల్లో పెరిగిపోతున్న అసంతృప్తిని చల్లార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వేస్తున్నది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతు భరోసా నిధులు వేస్తూ ఉండడం, పటాన్చెరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో రైతు భరోసా నిధులు అకౌంట్లలో పడకపోవడం రైతుల్లో ఆగ్రహన్ని కల్గిస్తున్నది. పక్క జిల్లాల్లో నియోజకవర్గాల్లో పక్క మండలాల్లో తమకు తెలిసినా రైతులకు రైతు భరోసా నిధులు అకౌంట్లో జమ కాగా తమ అకౌంట్లో రైతు భరోసా నిధులు రాకపోవడం ఏంటనే చర్చ తీవ్ర స్థాయిలో రైతుల్లో ప్రారంభమైంది. పటాన్చెరువు డివిజన్ పరిధిలోని జిన్నారం పటాన్చెరు రామచంద్రాపురం అమీన్పూర్ మండలాల్లోని రైతులకు రైతు భరోసా పథకం ద్వారా అకౌంట్లలో డబ్బులు రాలేదు. హైదరాబాద్ మహానగరానికి ఆనుకొని ఉన్న మండలాలలో జిహెచ్ఎంసి,పట్టణీకరణ ప్రభావం కారణంగా రైతులు వ్యవసాయము తక్కువగా చేస్తున్నారు అనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా నిధులు విడుదల చేయలేదు.

- పటాన్చెరు, సిరి న్యూస్

### కాంగ్రే నేతల దిద్దుబాటు చర్యలు

రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో పడకపోవడం పై రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉండడంతో కాంగ్రెస్ వర్గాల్లో భయం ప్రారంభమైంది. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతు భరోసా అకౌంట్లో డబ్బులు వేయకపోవడం తీవ్ర స్థాయిలో ప్రభావం చూపుతోందని కాంగ్రెస్ నాయకులకు అర్థం అయిపోయింది. విషయం గ్రహించిన అధికార పార్టీ నాయకులు తక్షణము దిద్దుబాటు చర్యలకు దిగారు ఈ మేరకు గురువారము పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు లేఖ రాశారు. రైతులకు తక్షణము రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. ఏ రైతుకు కూడా అన్యాయం జరగరాదనీ ఆయన సూచించారు.

పటాన్చెరువు నియోజకవర్గం ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నగరం లోని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆఫీస్ కి వెళ్లారు. మంత్రిని కలిసి పటాన్చెరువు నియోజకవర్గంలో రైతు భరోసా తక్షణం వేయాలని వినతి చేశారు. పటాన్చెరువు నియోజకవర్గ రైతులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు.

### ప్రతిపక్షాలకు బ్రహ్మాస్త్రం

రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా నిధులను పటాన్చెరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు వేయకపోవడం ప్రతిపక్ష పార్టీలకు బ్రహ్మాస్త్రంగా మారింది. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు తమదైన స్థాయిలో విమర్శలు ప్రారంభించాయి. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒక అడుగు ముందుకు దూసుకు వెళ్ళాయి. ఈ మేరకు శనివారము జిన్నారం మండల కేంద్రంలో రైతు కలిసి భారీ నిరసన కార్యక్రమాన్ని బీ ఆర్ ఎస్ ఏర్పాటు చేసింది. సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. జిన్నారం లో జరిగే నిరసన కార్యక్రమము ఏ మలుపు తిరుగుతుందో అని రాజకీయ పరిశీలకులు ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలకు రైతుల ఆశీస్సులు అత్యవసరం కాబట్టి రైతు భరోసా నిధులు విడుదల చేయడం పై అధికార పార్టీ నిర్లక్ష్యం వహిస్తే, ఆ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు శాపంగా మారే అవకాశం ఉంది.!



# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

■ సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 20 (సిరి న్యూస్) :** విత్తన, వ్యాపార లైసెన్స్ ఉన్నడీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి. నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమని ప్రావీణ్య జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున జిల్లాలోని రైతులు తమకు కావలసిన ఎరువులు విత్తనాలను విత్తన వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు సర్టిఫైడ్, ట్రూత్ ఫుల్ లేబుల్ ఉన్నవిత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ప్యాకింగ్ పై , ప్యాకింగ్ తేది, గడువు మూసే తేదీ ,పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాల గరిష్ట ధర జిల్లాలో రూ.901 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతకంటే ఎక్కువ డబ్బులు చెల్లించొద్దని అన్నారు. పెసర ,మినుము, కంది, సోయాబీన్, వరి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్యాకెట్ పై ముద్దరించిన గరిష్ట ధరకు మించి చెల్లించరాదన్నారు. బట్ట సంచులతో గాని ,విడిగా విత్తనాలను గాని గ్రామాలలో పర్యటించే దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు విక్రయిస్తామంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు. లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను తీసుకొని జాగ్రత్తపరచాలన్నారు. విత్తన రసీదులను విత్తన సంచులను సంచులపై ఉన్న ట్రూత్ ఫుల్ లేబుల్ సర్టిఫైడ్ లేబుల్ లను పంట ముగిసే వరకు రైతులు జాగ్రత్తపరచాలని సూచించారు. విత్తనాలు ఎరుగుల కొనుగోలులో రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, వ్యవసాయ



అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ,వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

■ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 20 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో శనివారం రేపు ఉదయం 9:30 గంటలకు రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు 10:00 నుంచి 11 గంటల సమయంలో ధర్నా కార్యక్రమనికి హాజరు కానున్నారు. ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మ రెడ్డి, మాణిక్ రావు, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి పాల్గొం టారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఈ ఆందోళనలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

- అధికారులు కలిసి కట్టుగా పనిచేయాలి
- మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలను విజయవంతం చేయాలి
- అదనపు. ఎస్పీ సంజీవరావ్




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 20 (సిరి న్యూస్) :** జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని అదనపు. ఎస్పీ సంజీవరావ్ తెలియజేశారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 20-26 జూన్ వరకు వారోత్సవాలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేకంగా అన్ని శాఖలు కలిసి పని చేయాలని అన్నారు. విధ్యాసంస్థలలో, ఇతర పని ప్రాంతాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వాటి వలన జరిగే అనార్ధల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వారం రోజుల పాటు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్నీ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్.డి.ఓ రవిందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకరేశ్వర్లు, ఎస్న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ లు, ఉద్యాణవన శాఖ, మున్సిపల్ శాఖకు చేందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరి న్యూస్) :** సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బొమ్మగోని ప్రశాంత్ గౌడ్ తెలిపారు. హుస్నాబాద్ మండలం పందిళ్ళ గౌడ సంఘం నేతలు సీఐ పవన్,ఎస్సై దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ జామ్ రహితంగా సిద్దిపేట



■ సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్

**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరి న్యూస్) :** ట్రాఫిక్ జామ్ రహితంగా సిద్దిపేట లవరాని తీర్చి దిద్దుతున్నామని ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ,రహదారి భద్రతను మెరుగుపరచడానికి చేపడుతున్న చర్యల గురించి ప్రజలకు తెలియజేయడం ఆనందంగా ఉందని,గత వారంలో మా ట్రాఫిక్ విభాగం చేపట్టిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు సాధించిన ఫలితాలు హర్షనీయమన్నారు. ట్రాఫిక్ జామ్ల నివారణ,రహదారి భద్రతా అవగాహన,ట్రాఫిక్ నియమాల అమలు గురించి గుర్తు చేశారు

# మంత్రిని కలిసిన సీపీ

**సిద్దిపేట జిల్లా, జూన్ 20 (సిరి న్యూస్) :** రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడం వివేక్ వెంకటస్వామిని పోలీస్ కమిషనర్ అనురాధ, మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి జిల్లా పర్యటన సందర్భంగా దుబ్బాక మండలం హబ్సిపూర్ చౌరస్తా అంబేద్కర్ సర్కిల్ వద్ద పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.



# వికలాంగులకు ఉచిత ఆపరేషన్ అభినందనీయం

- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 20 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని సహారా ఇంక్లూసీవ్ హాస్పిటల్లో అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయడం అభినందనీయమని ఎన్పీఆర్డీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ అన్నారు. సహారా హాస్పిటల్లో ఉచితంగా ఆపరేషన్ చేసుకున్న విద్యార్థులను సహారా హాస్పిటల్ డైరెక్టర్ మఠం శంకరయ్యతో కలిసి పరామర్శించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల కోసం ప్రత్యేకంగా హాస్పిటల్ పెట్టి, ఉచితంగా ఆపరేషన్ చేయడం వలన నిరుపేద వికలాంగులకు మేలు జారుగుతుందని అన్నారు. చిన్నతనంలోనే ఆపరేషన్ చేయడం వలన అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని అన్నారు. కార్పొరేట్ హాస్పిటల్లలో లక్షల్లో ఖర్చు అయ్యే ఆపరేషన్లను ఉచితంగా చేయడానికి హాస్పిటల్ యాజమాన్యం ముందుకు రావడం వలన పేదలకు ఉపయోగం కలుగుతుందని అన్నారు.సంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్రావ్యాప్తంగా 33 జిల్లాలోని వికలాంగులకు ఉచితంగా ఆపరేషన్స్ చేయడానికి హాస్పిటల్ యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. వికలాంగులతో పాటు వృద్ధులకు కూడా అవసరం అయిన ఆపరేషన్స్ రాబోయే రోజుల్లో ఉచితంగా చేయడానికి చర్యలు తిసుకుంటున్నారని తెలిపారు.

వికలాంగులు, వృద్ధులకు సహారా హాస్పిటల్ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. సహారా హాస్పిటల్ పేదల పాలిట వరంగా మారుతుందని అన్నారు. పైసా ఖర్చు లేకుండా హాస్పిటల్లో అవసరం అయిన వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం మంచి పరిణామమని అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడానికి కంగ్టి, వట్పల్లిలలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**పటాన్ చెరు, జూన్ 20 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో గత నెల 11న జరిగిన హత్య కేసును పటాన్ చెరువు పోలీసులు ఛేదించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సీఐ వినాయక రెడ్డి ఈ మేరకు కేసు పూర్వపురాలు వెలిగించారు. ఆయన కథ మేరకు కేసు పూర్వపరాలు ఇలా ఉన్నాయి. ఇస్నాపూర్ లోని దిప్శిక హాస్పిటల్ వెనుకాల ఉన్న సాయి కృష్ణ ఇంట్లో పై అంతస్తులో కిరాయకు ఉన్న కర్నాటకకు చెందిన సంతోష్, రమేష్‌లు ఈ కేసులో ప్రధాన నిందితులు. వీరి వృత్తి చెత్త కాయితలు ఏరుకోవడం, వీరు కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ జిల్లాకు చెందిన వ్యక్తులు ఈ నెల 11 వ నాడు ఇస్నాపూర్ గ్రామానికి వచ్చి ఇస్నాపూర్, ముత్తంగి పటాన్ చెరువు ఏరియా లలో చెత్త కాయితాలు, ఖాళీ వాటర్ బాటిళ్ళు ఏరుకొని పటాన్ చేరు శివారులోని వాల్యు జోన్ హైపర్ మార్ట్ ప్రక్కన ఉన్న స్క్రాప్ దుకాణములో సేకరించిన వస్తువులను రెగ్యులర్ గా అమ్ముతున్నందున ఆ దుకాణములో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ నసీర్ (19) అనే వ్యక్తి సంతోష్ భార్యతో అసభ్యంగా ప్రవర్తించినందున ఈ విషయము ఆమె తన తమ్ముడితో చెప్పుకొని బాధ పడిందన్నారు. వెంటనే నేరస్తులు సంతోష్, రమేశ్ ను ఎలాగైనా నసీర్ ను అంతమొందించాలని ప్లాన్ వేసుకొని, ఈనెల 10వ తేదీ నాడు రాత్రి 10 గంటల సమయంలో సంతోష్ పుట్టిన రోజు ఉన్నదని, దావత్ చేసుకుందామని ప్రేమతో పిలిచి నసీర్ తలను నేల కేసి బలంగా బాది చనిపోయాడని నిర్దారణ చేసుకున్న తర్వాత అదే ఇంటిలో ఉంచి, ఆ ఇంటికి బయట నుండి తాళం వేసి పారి పోయారు. ఈ కేసును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు పటాన్ చెరువు సిఐ వినాయక్ రెడ్డి ఆధ్వర్యములో ఒక టీం ను ఏర్పాటు చేశారు. ఈ టీం లో ఒక ఎస్సై, ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ ఉన్నారు. ఈ టీం సభ్యులు గుర్తు తెలియని నేరస్తులను గుర్తించి వారిని అరెస్ట్ చేసి నేరస్తులను ఈరోజు



అంటే తేది: 20.06.2025 నాడు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు సిఐ వినాయక రెడ్డి తెలిపారు. ఈ కేసులో గుర్తు తెలియని నేరస్తులను చాక చక్యంగా పట్టుకొన్న టీం సభ్యులు పటాన్ చేరు ఎస్ఐ శ్రీశైలం, హెడ్ కానిస్టేబుల్ మహేందర్, కానిస్టేబుల్ ఆంజయ్య లను పటాన్ చేరు సిబ్బందిని పటాన్ చేరు డీఎస్పీ ప్రభాకర్ అబినందించారని సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి తెలిపారు.

# చిరువ్యాపారుల వద్ద వసూళ్ల పర్వం



**పటాన్‌చెరు, జూన్ 20 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోగల మార్కెట్ లో థైబజార్ లో అధిక రుసుం వసూళ్లు చేస్తున్నారని అక్కడి చిరువ్యాపారులు ఆరోపిస్తున్నారు. తై బజార్ బజార్‌లో పాటపాడిన వారు ఈవిధంగా అధిక వసూలు చేస్తున్నారని వారు ఆలపించారు. ఈ విధంగా అధిక వసూళ్ళు చేస్తున్న పాతూరి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, తన అనుచరులు కొంత మంది కలిసి చిరు వ్యాపారుల పైన దాడి చేస్తూ 300 నుంచి 500 వరకు వసూలు చేస్తున్నారని చెప్పారు. తమను భయాందోళనలకు గురిచేసి వాస్తవం కంటే ఎక్కువ రుసుం వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం పైనా మున్సిపాలిటీ కమీషనర్ కు నెల రోజులు క్రితం ఒకసారి మళ్లీ గతవారం కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటి వరకు దీని పై కమిషనర్ శ్రీహరి ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇక నైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో ఈ దోపిడి పైన న్యాయ పోరాటం చేస్తామని ప్రజావాణిలో ఈ విషయం పైన, చిరు వ్యాపారులతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు.

# అసంపూర్తిగా ఇందిరమ్మ నమూనా ఇళ్ళు

- చెట్ల పొదలతో నిండిపోయిన పరిసర ప్రాంతం
- నిధుల లేమినా? అధికారుల నిర్లక్ష్యమా?



**ఝరాసంగం, జూన్ 20 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముందుగా ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మించాలని ప్రతిపాదించింది. దీని ఉద్దేశ్యం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే లబ్ధిదారులకు ఆదర్శంగా ఉండాలన్నాదే లక్ష్యం. కానీ అధికారుల నిర్లక్ష్యమో? నిధుల లేమితో తెలియదు కానీ మండల కేంద్రమైన ఝరా సంఘంలో తహసిల్దార్ కార్యాలయం ముందు భాగంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు అసంపూర్తిగా మారాయి. దీంతో ఈ ఇల్లు పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో దర్శనమిస్తుంది. స్లాబు, గోడల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. దీనికి తలుపులు బిగించకపోవడంతో పశువులకు, శునకాలకు అడ్డాగా మారింది. తాసిల్దార్ కార్యాలయం కు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు ఈ ఇల్లును మూత్రశాలంగా మార్చుకోవడంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతుంది. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన కల్పించి నిర్మాణం చేసుకోవాలని చెప్పే అధికారులే మోడల్ ఇందిరమ్మ ఇల్లును ఈ విధంగా వదిలిపెట్టడంతో పలువురు విస్మయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఈ మోడల్ ఇందిరమ్మ ఇల్లును పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.

# ఉపాధ్యాయురాలికి ఓయూ డాక్టరేట్



**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 20 (సిరి న్యూస్):** సికింద్రాబాద్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించి సంగారెడ్డి పట్టణంలో స్థిరపడిన మూల ఉషశ్రీ కు ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టర్, ఎం. ఉషశ్రీ,, హైదరాబాద్‌లోని కోఠి ఉమెన్స్ కాలేజీ లో ఎంఏ ఆంగ్లం, పూర్తైన తరువాత గత ఇరవై రెండు సంవత్సరాలుగా ఆంగ్లం విభాగంలో ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందిస్తూ, అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, డివిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ కళాశాల, వి వి ఆర్ ఐ టి మహిళల, గీతం యూనివర్సిటీ,లో పని చేసి, ప్రస్తుతం తెలంగాణ మైనారిటీ వెనుకబడిన తరగతులు స్కూల్, పటాన్ చెరువు లో, పి జి టి - ఆంగ్లం ఉపాధ్యాయురాలు,గా పని చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగం నుండి డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందని ఉషశ్రీ చెప్పారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగానికి మరియు తన రీసెర్చ్ సుపర్‌వైజర్ ఆచార్య పరిమల కులకర్ణి కి కృతజ్ఞతలు తెలియజేశారు .ఇది తన బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి



- పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ నేతల ధర్నా

**పటాన్ చెరు, జూన్ 20 (సిరిన్యూస్) :** రైతుభరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు 9:30 గంటలకు జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు నియోజకవర్గ బీఆర్ ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ రెడ్డి తెలిపారు. జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో రైతులకు న్యాయం కోసం ఒకరోజు ధర్నా చేపట్టినట్లు పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి అనే డిమాండ్ తో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మ రెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి హాజర అవుతున్నారని అన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గానికి చెందిన రామచంద్రపురం, జిన్నారం, పటాన్ చెరువు, అమీన్పూర్ మండలాలలో సుమారు 42,302 ఎకరాల భూమి ఉన్న రైతులు "రైతు భరోసా" నిధుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అయితే ఇప్పటి వరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాక పోవడంతో, వేలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఈ ఆందోళనలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రైతుల ఖాతాలలో రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధుల జమ

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 20 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నరైతుభరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈనెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ.116.32. కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17 వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 74894 మంది రైతుల ఖాతాలలో రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారు. ఐదు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 312879 మంది రైతుల ఖాతాలలో రూ.298.43 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఐఐటీ హైదరాబాద్‌కు 664వ ప్రపంచ స్థాయి ర్యాంక్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 20 (సిరి న్యూస్):** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ తన ఆరోహణను కొనసాగిస్తోంది. ప్రపంచ విద్యా రంగంలో క్యు ఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో మెరుగైన స్థానంతో, 664వ ప్రత్యేకమైన ప్రపంచ ర్యాంక్‌ను పొందింది. ఇది గత సంవత్సరం 681-690 బ్యాండ్‌లో ఉన్న స్థానం నుండి గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది, విద్య, పరిశోధన మరియు ప్రపంచ ప్రభావంలో రాణించడానికి ఐఐటిజి హెచ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ముఖ్యంగా, ఐఐటిజిహెచ్ ప్రపంచ విద్యాసంస్థలలో టాప్ 10శాతం సంస్థలలో ఒకటిగా నిలిచింది, వీటిలో అధ్యాపకులకు సైటేషన్లు ఉన్నాయి. పరిశోధన ప్రభావాన్ని అంచనా వేసే ఈ మెట్రిక్, అన్ని మూల్యాంకన సూచికలలో అత్యధిక వృద్ధిని సాధించింది, ఇది ఐఐటిజిహెచ్ అధ్యాపక సహకారాలకు పెరుగుతున్న ప్రపంచ గుర్తింపును ప్రదర్శిస్తుంది. ఐఐటిజిహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి ఎస్ మూర్తి ఈ విజయం పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఈ మెరుగుదల ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న ప్రభావవంతమైన మరియు అంతర్‌విభాగ పరిశోధనలపై మా బలమైన దృష్టిని ప్రతిబింబిస్తుంది. మా క్యూ ఎస్ ర్యాంక్ మా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల సమిష్టి ప్రయత్నాలకు నిదర్శనం. ప్రపంచ విద్యా పటంలో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించడం మాకు గర్వకారణం, సరిహద్దులను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాము. యువ ఐఐటీలలో ఒకటిగా, ఐఐటిజిహెచ్ ప్రపంచ గుర్తింపును సాధించడానికి వయస్సు అడ్డంకి కాదని నిరూపిస్తూనే ఉంది. ఈ ర్యాంకింగ్ మైలురాయి అత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మా విద్యా లక్ష్యాన్ని సాధించడానికి మా పరిశోధన అవుట్‌పుట్, అధ్యాపక నాణ్య విద్యార్థుల అనుభవాన్ని మరింత బలోపేతం చేయడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది అని ఐఐటిజిహెచ్ నోడల్ ర్యాంకింగ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అనామిక భార్గవ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ

- పంపిణీ చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి
- టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు తోపాజి అనంత కిషన్




**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 20 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నిర్మల జయ ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా 250 ఇంటి ధృవపత్రాలు అందజేశారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ, దొరలా పాలనకు, ప్రజాపాలనకు ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ పాలనలో 6 గ్యారంటీలు పూర్తిగా అమలవుతున్నాయని భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను చేరదీసి, పథకాలను సమర్ధవంతంగా ప్రజలకు చేరవేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వము కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తూ సన్నబియ్యాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయకపోగా, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ సొసైటీ పిడి చలపతిరారావు, వాచి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు కూన సంతోష్, సోహెల్ అలీ, మున్సిపల్ అధికారులు, 38 వార్డుల ఇన్చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కూపంగా డబుల్ బెడ్ రూమ్‌లు

**అందోల్, జూన్ 20 (సిరి న్యూస్) :** అందోల్ కుమ్మరిగూడెంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మురికి కాలువలతో చెత్తచెదారంతో నిండిపోతుంది, ఇక్కడ డబుల్ బెడ్ రూములు ఇల్లు అంటే ఇల్లు లేనివారికి ఇల్లు ఈయడమే లక్ష్యంగా తీసుకున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఇప్పుడు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు ఉన్న వారికి ఇండ్లు వస్తున్నాయి, ఇల్లు జాగా, ఉండడానికి ఇల్లు లేక, ఎంతోమంది ఆందోళనలో ఉన్నారు.. అలాంటివారికి ఇండ్లు ఇవ్వకుండా డబల్ బెడ్రూంలో చాలామంది బయట నుండి వచ్చిన వారే ఉన్నారు, బీహార్ వాళ్ళకి మరియు ఎక్కడి నుంచో వలస వచ్చిన వాళ్లకి ఇక్కడ డబుల్ బెడ్ రూములు రెంటుకిస్తున్నారు అలాంటి వారి పైన వెంటనే చర్య తీసుకొని ఎవరికైతే లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూములు వచ్చిందో వాళ్లు ఉండకుండా వేరే వాళ్లకు ఇచ్చిన వారిని వెంటనే ఆ బెడ్ రూములు నుంచి వాళ్ళని తొలగించి నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని మాజీ కౌన్సిలర్ తోట్ల మమత రామకృష్ణ అన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ శ్రేణుల భూమి పూజ



**నర్సాపూర్, మే 20 (సిరి న్యూస్):** నర్సాపూర్ మండలంలో రుస్తుం పేట్, అధ్మపూర్, అహ్మద్ నగర్ గ్రామాలలో శుక్రవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పాల్గొన్నారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరా గాంధీ అప్పట్లో గరీబి హటావో నినాదంతో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించారని గుర్తుచేశారు. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఇందిరమ్మ ఇండ్లకు పట్టాల పంపిణీ చేస్తున్నాం అన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త,నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, మాజీ ఎంపిటిసి అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తరుణ్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మహిళా నాయకురాలు వినోద, మేఘమాల, రాజు, రాజేందర్, మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొనారు.



# భూభారతికి పోటెత్తిన దరఖాస్తులు



- **చివరి రోజు కావడంతో భారీగా తరలివచ్చిన రైతులు**

**రామాయంపేట, జూన్ 20 (సిరి న్యూస్)** : గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. అందులో భాగంగా రైతులు తమ సమస్యలను విన్నవించుకోవడానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. పైలట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో.. మండలాలలో రెవెన్యూ సదస్సులను పూర్తి చేయడం జరిగింది. శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సులో చివరి రోజు కావడంతో ఆయా మండల కేంద్రాల్లో రైతులు దరఖాస్తులు చేయడానికి పోటెత్తారు.. అందులో భాగంగా రామాయంపేట పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు భారీ ఎత్తున రైతులు తరలివచ్చి తమ భూ సమస్యలపై దరఖాస్తులు చేశారు. రామాయంపేట పట్టణంలో ఉన్న రైతు వేదిక నందు శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ రామాయంపేట మండల వ్యాప్తంగా 16 గ్రామాల నుండి ఇప్పటి వరకు మొత్తం 1854 దరఖాస్తులు వచ్చాయన్నారు.రెవెన్యూ సదస్సులో ప్రజలు సానుకూలంగా స్పందించి దరఖాస్తులు చేసుకున్నారని చాలా సంతోషంగా ఉందన్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 45 రోజుల్లోగా పరిష్కారం చేస్తామన్నారు.రామాయంపేట పట్టణంలో ఉన్న 1421 సర్వే నెంబర్ లో రెవెన్యూ ఫారెస్ట్ భూములు కోర్టు కేసులు నడుస్తున్నాయని వాటిని ఉన్నతధికారుల ఆదేశాల మేరకు తదుపరి భూ సమస్యలు ఏమైనా ఉంటే తాము పరిష్కరం చేస్తామన్నారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రశాంతంగా రెవెన్యూ సదస్సులకు ప్రజలు సానుకూలంగా స్పందించి దరఖాస్తులు చేసుకున్నందుకు ప్రజలందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గౌస్ మైయినోద్దీన్ రూరల్ ఆర్ఐ గోపి రెవెన్యూ అధికారులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జక్కపల్లి మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే సునితా రెడ్డి



**నర్సాపూర్, మే 20 (సిరి న్యూస్) :** జక్కపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీని శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో ఎమ్మెల్యే సునితా రెడ్డి సందర్శించారు.. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా నాణ్యమైన భోజనం పెడుతున్నారా అనే విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు ,అనంతరం ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థులతో కాసేపు మాట్లాడి యూనిఫామ్ కోసం స్కూలు యాజమాన్యానికి ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం నుండి పంపిణీ చేసే స్కూల్ యూనిఫాం ను తీసుకోవాలని చెప్పారు ఏదైనా సమస్య ఉంటే నాకు ఫోన్ కాల్ ద్వారా తెలియజేయండి అని ఎమ్మెల్యే సునితారెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బారాసా సీనియర్ నాయకులు సత్యం గౌడ్ షేక్ హుస్సేన్, చిరివేళ్ళ ప్రసాద్ ,నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, తంగేడుపల్లి ఆంజనేయులు, పిల్లి ఆనంద్ , శివ కుమార్ ,శ్రీనివాస్ రెడ్డి ,జితేందర్ రెడ్డి,పటేల్ రాంచంద్రయ్య,శ్రీనివాస్ గౌడ్, గడ్డి జగన్, వంజరి శివకుమార్, విఠల్ గుప్త, కృష్ణా గౌడ్,శంకర్ గౌడ్ , గడ్డి ఆగమయ్య, మన్నె శ్రీనివాస్, మన్నె మురళి,యువ నాయకులు భరత్, రవితేజా రెడ్డి, తలారి శేకులు ఉన్నారు..

# నూతన శౌచాలయాలు శుద్ధనీటి యంత్రం ప్రారంభోత్సవం




**కౌడిపల్లి, జూన్ 20 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీచ్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియ, పెగాసిస్టం సంస్థల ఉమ్మడి భాగస్వామ్యంతో పాఠశాలలో బాల బాలికలకు నూతన శౌచాలయాలు, నీటిశుద్ధి యంత్రం ఏర్పాటు చేయడం జరిగింది.. పాఠశాలలో తీవ్ర మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.ఈక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయుల చొరవతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ శౌచాలయాల నిర్మాణానికి ముందుకు వచ్చి నిర్మించడం జరిగింది.నేడు సంస్థ ప్రతినిధులు ధరణి సుయోధన్,షేక్ అయుమ్,జిల్లా విద్యాశాఖాధికారి రాధకిషన్,మండల విద్యాధికారి బాలరాజు . ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పదమున్న వారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ముందుకు వచ్చి సహాయం చేస్తే ఎంతోమంది విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అలాగే మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్బిఐ వారు సిఎస్ఆర్ నిధులతో రెండు టాయిలెట్లను నిర్మాణం చేపట్టడం జరిగింది ఈ టాయిలేట్లను గురువారం డీఈవో రాధా కిషన్ ,ఎంఈఓ బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సాజిద్ అలీ, ఓంప్రకాష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేడు పటాన్‌చెరులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు



- మైత్రి మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు
- 3000 వేల మంది హాజరవుతారని అంచనా
- ప్రతి ఒక్కరికి యోగ గొప్పతనం తెలియజేయడమే లక్ష్యంగా యోగా డే వేడుకలు
- భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూన్ 20 (సిరి న్యూస్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి యోగా ప్రాముఖ్యత తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నేడు పటాన్ చెరువు పట్టణంలోని మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మైత్రి మైదానంలో యోగా డే వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో.. విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని తెలిపారు. విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు. యోగ మార్గం ఆవిష్కృతమైన భారతదేశంలో ప్రజలందరూ యోగ సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు. యోగ వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహర్షి పతాంజలి సంస్థ శిక్షకుల ఆధ్వర్యంలో యోగ విన్యాసాలు చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి. 9 గంటల వరకు యోగా వేడుకలు జరుగుతాయని తెలిపారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, కార్మికులు మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు.

# రైతుల సమస్యలు తీర్చడానికే రెవెన్యూ సదస్సులు



- టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సదాశివపేట, జూన్ 20 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని పెద్దాపురం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సును కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రావడం జరిగింది. ఈసందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... రైతులు అధికారుల చుట్టూ కాకుండా అధికారులే రైతుల చుట్టూ తిరుగుతూ వారి యొక్క సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, రైతులు భూమి విషయంలో ఎటువంటి సమస్య ఉన్న కూడా అధికారులు వారి యొక్క సమస్యను తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,మండల, పట్టణ అధ్యక్షులు చాట్ల సిద్దన్న, మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పెద్దాపూర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి, కొమురయ్య,అరుణ్, సందీప్, మోహన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**చేగుంట, జూన్ 20 (సిరి న్యూస్) :** చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు కర్రె స్వామి శంకుస్థాపన చేసి, ముగ్గులు పోశారు... ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరం ఉందని, గత ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టకపోవడంతో,ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం జరిగిందిఅని అన్నారు, అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట, ప్రతి పథకం ప్రజల వద్దకే వెళుతుందిఅని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల , మా గ్రామానికి 15 మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి మెదక్ జిల్లా నూతన మంత్రివర్యులు వివేక్ కు,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డికి, చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల్ కమిటీకి, కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మండల ఏఈ, మహమ్మద్ రియాజ్, గ్రామ కార్యదర్శి స్రవంతి, ఇందిరమ్మ కమిటీ, మెంబర్స్, శ్రీనివాస్, స్వామి, నర్సింలు, రాజేశ్వరి, సౌందర్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం, నరేష్, కే స్వామి, సురేష్, జె స్వామి, స్వామి, యాదగిరి,లక్ష్మణ్,అంజి, నర్సింలు, వెంకట్, దుర్గయ్య, శేఖర్, నర్సింలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# సాయి కృష్ణవేణి స్కూల్లో 100 రోజుల ప్రణాళిక



**ఆందోల్, జూన్ 20 (సిరి న్యూస్) :** అందోల్ - జోగిపేట పురపాలక సంఘంలోని సాయి కృష్ణవేణి స్కూల్‌లో తెలంగాణ రైసింగ్ 2047, 100 రోజుల ప్రణాళికలో భాగంగా కమిషనర్ తిరుపతి ఆదేశానుసారం వ్యర్తాల నిర్వహణపై అవగాహనా కల్పిస్తూ ప్రతి పాఠశాలలో విధిగా కంపోస్ట్ పిట్ ఏర్పాటు చేయాలనీ పాఠశాలలో ఉత్పత్తి అయినా వ్యర్థాలతో వర్మికంపోస్ట్ తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి విద్యార్థి వారి వారి ఇంటి ఆవరణలో కంపోస్ట్ తయారు చేయుటకు తల్లిదండ్రులకు అవగాహనా కల్పించాలని పునర్వినియోగం పునరుత్పత్తి, ఏరువుల తయారీ పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమములో ఆర్ఐ నారాయణ సానిటరీ ఇన్స్ పెక్టర్ వినయ్, లక్ష్మీనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

- ఎస్ ఇటిక్యాల పంచాయతీ సెక్రెటరీ అరవింద్



**పుల్కల్ మండల్ జూన్ 20 (సిరి న్యూస్) :** పుల్కల్ మండలంలో ఎస్ ఇటిక్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం మొదటి విడత ప్రారంభించారు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అనుమతి పత్రాలను పట్టాదారులకు అందజేశారు. ఎస్ ఇటిక్యాల గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ అరవింద్ షబీనా బేగం కి ఇందిరమ్మ ఇండ్లకు సంబందించిన ఇండ్ల పట్టాలు అందజేసి కట్టుకోవడానికి ముగ్గు వేశారు. ఈకార్యక్రమంలో వెంకటేశం, డైరెక్టర్ లింగం, కే సుధాకర్, లక్ష్మణ్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్, టీ ప్రభాకర్, సిహెచ్ భూషణం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు అక్షరాభ్యాసాలు



**శివంపేట్, జూన్ 20 (సిరీ న్యూస్) :**శివంపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బగులాముఖి అమ్మవారి గుడిలో అక్షరాభ్యాసాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ పూజారి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిడిపిఓ గారు హాజరై నారు. చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అవకాశం చాలా మంచిదని చిన్నారులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండి మంచిఅక్షరాభ్యాసాన్ని కొనసాగించాలని ఈ కార్యక్రమంలో తల్లులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ సంతోష అంగన్వాడీ టీచర్లు నవీన కృష్ణవేణి ఆయాలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిత్య యోగాసాధన వల్ల ఎన్నో ఉపయోగాలు

▪ మెదక్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం గణేష్ రవి కుమార్



**చేగుంట, జూన్ 20 (సిరి న్యూస్):** చేగుంట పట్టణ కేంద్రం లో యోగ డే సందర్భంగా జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్ రవికుమార్ మీడియా సమావేశంలో యోగ గురించి,మాట్లాడుతూ యోగం అంటే అదృష్టం, కూడిక, కలయిక, సంబంధం, ధ్యానం అని అర్థాలు ప్రచారంలో ఉన్నాయి. అదృష్టం అను అర్థంలో యోగా శబ్దాని వాడుతూ యోగం బాగుండటం వల్ల ఇంతవాడు,అంతవాడు అయినాడని అంటూ ఉంటారు.యోగాభ్యాసం మనిషికి ఆరోగ్యం శక్తి తేజస్సు చురుకుదనం ప్రసాదించడమే గాక మనిషి జీవితంలో సుఖ, సంతోష, ఆనందాన్ని నింపుతుంది. ఆరోగ్యం సరిగా లేకపోతే, సిరిసంపదలు, ఎన్ని ఉన్నా వ్యర్థం, పరమేశ్వరుడు యోగ విద్యకు ఆద్యుడు అని అంటారు,. అనేకమంది యోగులు, మునులు, ఋషులు, మహర్శులు, బ్రాహర్షులు, యోగ విద్యను ప్రపంచానికి అందించారని, ఆనాడు ప్రచారంలో ఉన్న యోగ ప్రక్రియల్ని పరిశోధించి, స్వానుభవంతో, ఐదు వేల సంవత్సరాలకు,పూర్వం పతంజలి మహర్షి,రచించిన యోగ దర్శనం మహత్తరమైన యోగ శాస్త్ర గ్రంథం అని చెప్పవచ్చు ,యోగాలో ఆరు రకాలుగా విభజించబడ్డాయి రాజయోగం, భక్తియోగం, జపయోగం, జ్ఞానయోగం, కర్మయోగం, హఠయోగం ఇవన్నీ కూడా యోగ శాస్త్రానికి సంబంధించిన నిధులేఅని, మనం జీవిస్తున్న ఈనాటి ఆధునిక యుగంలో అత్యాధునిక నగర జీవితంలో,క్షణ క్షణం, మనిషికి కలుగుతున్న,టెన్షన్, వత్తిడి, నీరసం, నిస్పృహ,భయం, వ్యతిరేక ఆలోచనలు,అవగాహన శక్తి తరుగుదల మొదలగు రుగ్మతలు తగ్గిపోతాయి. శారీరకంగాను మానసికంగానూ సుఖశాంతులు ఆరోగ్యం,పొంది ఆత్మవికాస, మార్గాన పైనుంచి తన జన్మని, సార్థకతను చేసుకుంటాడు. ద్వేషం, అసూయ, ఆవేశం మొదలగు దుష్ప్రవర్తనలు తగ్గి ప్రశాంతతత, స్థిరత్వం మనిషి పొందుతాడు. యోగ చేయడం వలన మధుమేహం, అస్తమ, రక్తపోటు, గుండెపోటు, నడుము నొప్పి మోకాళ్ళ నొప్పి మెదడుకు సంబంధించిన వ్యాధులతోపాటు అన్ని రోగాలకు యోగా,దివ్య ఔషధంగా పనిచేస్తుంది. యోగాభ్యాసం అలవాటు కాగానే మనిషి దినచర్య అలవాట్లు ఆలోచన విధానం ఆహార విహారాదులు మార్పు చెందుతాయి అని. యోగాసన చేయడం వలన తమ నిత్య కార్యక్రమాల్లో విధుల్లో, దక్షత, ఏకాగ్రత,చురుకుజనం సాధించి తమ ఉన్నతాధికారుల మన్నన పొందుతారు. యోగ అభ్యాసం చేయడానికి మిగతా క్రీడల్ల కాకుండా గాలి,వెలుతురు,వచ్చే ప్రదేశాల్లో కిటికీలు తలుపులు తెరిచి ఉన్న గదుల్లోనూ సమతలంగా ఉన్నచోట యోగాభ్యాసం చేయవచ్చు.యోగాభ్యాసం చేయడానికి అడ్డం మూడు అడుగులు, పొడవు ఆరడుగుల స్థలం ఉంటే చాలు. యోగాభ్యాసం చేయడానికి ఉదయం సాయంత్రం అనుకూలమైన సమయం. యోగ చేయడానికి ముందు అల్పాహారం తీసుకుంటే ఒకటిన్నర గంటల సమయం, భోజనం చేసినట్లయితే మూడు గంటల వ్యవధి వ్యత్యాసం ఉండాలి. యోగ్యాభ్యాసం చేయడానికి ఆరు సంవత్సరాల పైబడిన పిల్లల నుండి వంద సంవత్సరాల పైబడిన వారు కూడా యోగ సాధన చేయవచ్చు. ఇప్పటి కాలంలో ఎక్కువమంది హఠాయోగ ఆచరిస్తారు శరీరం, మనసు, ప్రాణం, బుద్ధి, ఆత్మ మొదలగు గల అవయవాలను మరియు ఆనాటి పలు యోగ విధానాలను దృష్టిలో పెట్టుకొని వాటిని పరిశోధించి పతంజలి మహర్షి యోగ అష్టంగాన్ని ప్రతిపాదించారు. అవి






1)యమ 2)నియమ 3)ఆసన 4)ప్రాణాయామ 5)ప్రత్యాహార 6)ధారణ 7)ధ్యానం 8)సమాధి వీటినే అష్టాంగ యోగ అంటారు. పతంజలి మహర్షి కాలంలో 84లక్షల ఆసనాలను ఆచరించేవారు.ఇప్పటి కాలంలో 400 వరకు ఆసనాలను ఆచరిస్తున్నారు వాటిలో ముఖ్యమైన పద్మాసనం, బద్ధపద్మాసనం, సిద్దాసనం, సుఖాసనం, పచ్చి మొత్తానాసనం, పాదహస్తాసనం, అర్థ చక్రాసనం, చక్రాసనం, త్రికోణాసనం, వృక్షాసనం, వజ్రాసనం, వ్యాగ్రసనం, టిట్టిభాసనం, ఉత్తితపాదహస్థాసనం, భద్రాసనమ్ వృక్చా, ఉష్ట్రాసనం, భుజంగాసనం శలభాసనం, సేతుబందాసనం, పవనముక్తాసనం, ధనురాసనం, హలాసనం,సర్వాంగాసనం,భూమాసనం, కుక్కుటాసనం, మాయురాసనం, శీర్షాసనం,శవాసనం ముఖ్యమైనవి. ప్రాణాయామములో కపాలబాతి,కంటబాతి, నాడీ శోధన,శీతలి, సిత్కారి, బ్రమరి ప్రాణాయామం, ధ్యానం ముఖ్యమైనవి ముఖ్యంగా ప్రతి రోజు యోగ ప్రాణాయామం ఆచరించడం వల్ల మానవ శరీరంలోని 600కండరాలు, 206 ఎముకలు,72 వేల నాడులతో పాటు శరీరం లోని ముఖ్యమైన అవయాలైన గుండె, మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు, కిడ్నీలు, అన్నవాహిక, ప్రేగులతో పాటు అన్ని అవయవాలు మెరుగుపడి ఆరోగ్యంగా ఉంటారని,ప్రాణాయామం వలన ముఖవర్చస్సు తో పాటు ఏకాగ్రత పెరిగి నిత్య యవ్వనంగా ఉంటారని తెలిపారు.ప్రతి రోజూ యోగా చేయడం వలన షుగర్, రక్తపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్, వెన్నునొప్పి, మేడ నొప్పులు, ఆస్తమా, మెదడుకు సంబంధించిన వ్యాధులతో పాటు ప్రతి వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు.యోగా, ప్రాణాయామం వలన రోగులు మందులు వాడవలసి అవసరం ఉండదని తెలిపారు. వీటితో పాటు షట్క్రియలు, ముద్రలతో కూడా చాల ఉపయోగాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ

**శివంపేట్, జూన్ 20 (సిరి న్యూస్) :**శివ్వంపేట : మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శివ్వంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం శేరిపల్లి నరేష్ దంపతులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 5 కేజీల సన్నబియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా పరిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి తమకు వేతనాలు రావడం లేదని ఈ విషయం తెలుసుకున్న నరేష్ దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా మాకు బియ్యంతో పాటు గా నిత్య వసర సరుకులు అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడి ఆశీర్వాదాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్న మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, విలేకరులు గోవింద్ చారి, రాజు, సానే ఆనంద్, రాజీపేట నగేష్, ఖదీర్ లతో పాటు పరిశుధ్య కార్మికులు ఉన్నారు.



## సైబర్ క్రైమ్ పై అవేర్‌నెస్ పోస్టర్ విడుదల

**శివంపేట్, జూన్ 20 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలో ఎస్సై మధుకర్ రెడ్డి సైబర్ క్రైమ్ అవేర్నెస్ పోస్టర్ను శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ శివంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ముఖ్యమైన ప్రదేశాలలో సైబర్ అవేర్నెస్ పోస్టర్స్ ను అంటించడం జరుగుతుందని అన్నారు. తద్వారా ప్రజలందరూ కూడా చైతన్యవంతులు కావాలని, ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 19 30 నెంబర్ కి కాల్ చేయాలని ఎస్ఐ మధుకర్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.



## కిరాణం షాపులో
# గంజాయి చాక్లెట్ల పట్టివేత

▪ విజిలెన్స్, ఎక్సైజ్ పోలీసుల సంయుక్త తనిఖీలు

**అమీన్ పూర్, జూన్20 (సిరిన్యూస్)** 55 గంజాయి చాక్లెట్లు తో పాటు,రూ. 35 వేల విలువ చేసే అక్రమ మద్యం ను రామచంద్రపురం విజిలెన్స్ పోలీసులు సీజ్ చేశారు. విజిలెన్స్ సీఐ నాగుల్ మీర, ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం... అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వాణి నగర్ లో శుక్రవారం రామచంద్రపురం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కిరాణం షాప్ తో పాటు బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వెంకటయ్య, రవీందర్ షాపులు తనిఖీలు చేయాగ వద్ద నుండి రూ. 35 వేల విలువ చేసే మద్యం ను స్వాధీనం చేసుకున్నారు, అదేవిధంగా కిరాణా షాపులో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ఒరిస్సా కు చెందిన జితేందర్ మాలిక్ నుండి 300 గ్రాముల 55 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి చాక్లెట్ల విలువ 7వేల వరకు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన మద్యం, గంజాయి చాక్లెట్లను పటాన్ చెరు ఎక్సైజ్ పోలీసులకు అప్పగించగ, ఈ మేరకు ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



- పలు గ్రామాల్లో భూమి పూజ చేసిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిన్ రెడ్డి

**వెల్దుర్తి, జూన్ 20 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని మానేపల్లి, మంగల్పర్తి, యశ్వం తరావుపేట్, కుకునూర్, వెల్దుర్తి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శుక్రవారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజిరెడ్డితో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రెడ్డి శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే పేదలకు ఇండ్లు నిర్మాణాలు జరిగాయని రాష్ట్రంలో చాలా చోట్ల ఇందిర్మ కాలనీలు ఉంటాయని గుర్తు చేశారు.నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 3500 ఇండ్లు ప్రతి ఒక్క ఇల్లు నిరుపేదలకు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. ఇల్లు అనేది ఒక వ్యక్తికి ఆశ్రయం మాత్రమే కాదు అది గౌరవం, భద్రత, స్వాతంత్ర్యం.అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను సాకారం చేయడమే మా ధ్యేయం అని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మండల నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మరమ్మతుకు నోచుకోని రోడ్డు

- బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు
- మూడు గ్రామాల ప్రజలు జాతీయ రహదారిపై రాస్తారోకో

**నర్సాపూర్, మే 20 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మండలంలో కొండాపూర్, కాగజ్ మద్దూరు, నత్నాయపల్లి గ్రామాల గుండా వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా చెడిపోయింది గుంతల మయం కావడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాలు చెడిపోతున్నాయి వాహనాలు నడపాలంటే భయం వేస్తుంది గ్రామస్తులు అంటున్నారు ఈ రోడ్డు మరమ్మతులు చేయాలని లేక కొత్త రోడ్డు వేయాలని మరియు ఆర్టీసీ బస్సులు రాకపోవడం గంటల తరబడి నిరీక్షణ చేసిన ఈ మార్గంలో బస్సులు సరిగ్గా రాకపోవడంతో కళాశాల విద్యార్థులు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు ఎక్కువ నడపాలని బిజెపి పార్టీ నేతలు రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై రాస్తారోకో చేశారు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.. ఈకార్యక్రమంలోమండల అధ్యక్షుడు నీలి శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్. సంఘ సాని రాజు ,మహేష్ హరి మహేష్ నవీన్ ప్రవీణ్ కృష్ణ మల్లేశం కృష్ణ, ఎల్లం రాజేష్ ఆంజనేయులు నరేందర్, శివకుమార్, పాల్గొన్నారు..



# మూడుపువ్వులు, ఆరు కాయలుగా కలప వ్యాపారం

- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు



**చేగుంట, జూన్ 20 (సిరి న్యూస్) :**కలప వ్యాపారుల, స్వార్థానికి పచ్చని చెట్లు బలవుతున్నాయి. చేగుంట మండల కేంద్రంలో కలప స్మగ్లర్లు, గ్రామాలలో చెట్లను యథేచ్ఛగా నరికి వేయడంతో రోజురోజుకు అడవి సంపద, అంతరించిపోతున్న సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వివరిస్తున్నారు.. మండల కేంద్రంలో ఉన్న కొందరు కలప స్మగ్లర్లు వేప, తుమ్మ, చింత, వంటి చెట్లను విచ్చలవిడిగా నరికి ప్రతినిత్యం గ్రామాల,నుండి పట్టణ కేంద్రంలో ఉన్న పలు కంపెనీలకు చేరవేసి లక్షల్లో సంపాదిస్తున్నారు, వీళ్ళ వ్యవహారం దొరికితే దొంగలు, లేకపోతే దొరలు అన్నట్టుగా మారింది, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ,స్మగ్లర్ల పైన, గట్టినిగా పెట్టి, పర్యావరణాన్ని కాపాడాలని, వృక్ష ప్రేమికులు అంటున్నారు.

## నిబంధనలు ఇవి :

ప్రభుత్వ నియమ, నిబంధన ప్రకారం రైతు పొలాల్లో, రహదారులు, కొండల్లో, ఉన్న చెట్లను నరికి వేయాలంటే ఓల్టా చట్టం ప్రకారం, ముందుగా తమ పొలం లో ఉన్న చెట్లను, సర్వేనెంబర్ తో సహా, తాసిల్దార్ కు దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి, అనంతరం రెవెన్యూ అధికారులు అట్టి చెట్లను పరిశీలించి, సంబంధిత అడవి అధికారులకు నివేదిక సమర్పిస్తారు, అనుమతి కోసం అడవి అధికారులకు చాలానా చెల్లించి, ఆమోదం లభించాకే చెట్టు నరికి, తరలించాలి, కానీ స్మగ్లర్లు క్షేత్రస్థాయిలో, అధికారులకు దరఖాస్తు చేసుకున్న దాఖలాలు లేవు, స్మగ్లర్లు చెట్లను అడ్డగోలుగా చెట్లు నరికి లక్షల్లో వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు కోరుతున్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్

**పెద్దశంకరంపేట, జూన్ 20 (సిరి న్యూస్) :** సైబర్ మేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించి, వారికి సంబంధించిన జాగ్రత్తల గురించి చెబుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల నుండి ప్రజలు మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర విషయాలు సంబంధించి పోస్టర్ లో వివరించడం జరిగిందన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే వాటికి సంబంధించి ఫిర్యాదు ఏ విధంగా చేయాలో తెలిపారు. సైబర్ క్రైమ్ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్లను ఆయా గ్రామాలలో ప్రధాన కూడళ్ల వద్ద అతికించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట . అల్లాదుర్గం ఎస్సై లు ప్రవీణ్ రెడ్డి. శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

